జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 1-6-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 689 పేజీలు: 4 వెల : రూ.7








# దటీజ్.. నాయుడు!

* ప్రసంగాలు చెబితే.. మాటల నాయుడు
* రైల్వేస్టేషన్లలో బెంచీలు ఏర్పాటు చేస్తే.. బెంచీల నాయుడు
* మత్స్యకార గ్రామాల్లో సోలార్ వేస్తే.. సోలార్ లైట్ల నాయుడు
* కేంద్రీయ విద్యాలయం తెస్తే.. కేవీ నాయుడు
* స్టేడియం నిర్మాణానికి నిధులు తెస్తే.. క్రీడల నాయుడు
* నేరడి కలను నిజం చేసి.. రైతుల నాయుడు
* విశాఖ రైల్వే జోన్ తీసుకువస్తే.. రైల్వే జోన్ నాయుడు
* ఈ యువ నాయకుడి ఆలోచనలకు.. దేశమే ఫిదా
* ఈ రామ్మోహన్ నాయుడు.. సిక్కోలుకే గర్వకారణం

**శ్రీకాకుళం, మే 31 (వార్త):** ప్రసంగాలు చెబితే మాటల నాయుడు అన్నారు.. రైల్వే స్టీల్ బెంచీలు ఏర్పాటుచేస్తే స్టీల్ బెంచీల నాయుడు అన్నారు. సౌర విద్యుత్ దీపాల కాంతులతో సిక్కోలు మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపితే సోలార్ లైట్ల నాయుడు అన్నారు. విమర్శలను ఎప్పుడూ సవాల్‌గా తీసుకునే ఆ నాయకుడు.. అభివృద్ధి విషయంలో టాప్ గేర్ వేశారు.. స్టీల్ బెంచీలు, నుండి గాల్లో ఎగిరే విమానాల దాకా చెయ్యాలంటే నేనే అంటూ చేసి చూపిస్తున్నారు.. ఆ స్టీల్ బెంచిల నాయుడే.. ఆ సోలార్ లైట్ల నాయుడే.. ఇప్పుడు కేంద్రీయ విద్యాలయ కెవి నాయుడు అయ్యారు. రైళ్ళలో అభివృద్ధి చూపిస్తూ రైల్ మోహననాయుడు అయ్యారు. ఏభై ఏళ్ల నేరెడి కలను నిజం చేసి రైతుల నాయుడు అయ్యారు. ఎర్రన్న విద్యా సంకల్పంతో విద్యార్థులకు నైపుణ్యాన్ని చేరువ చేసి చదువుల నాయుడు అయ్యారు. నూతన జోన్ సాధనతో రైల్వే జోన్ నాయుడు అయ్యారు. జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తూ అక్కడా నాయుడు అయ్యారు. ఉద్యానవనాలను అభివృద్ధి చేస్తూ పార్కుల నాయుడు అయ్యారు. దివ్యంగులకు తోడుగా దేశమే మెచ్చే కార్యక్రమాలను చేస్తూ బధిరుల పాలిట నాయుడు అయ్యారు. ఆటగాళ్లకు అధునాతన పాత్రుని వలస స్టేడియం నిర్మాణానికి నిధుల మంజూరు చేయించి క్రీడల నాయుడు అయ్యారు. ఆలయాలకు వందల కోట్ల అభివృద్ధి పనులతో క్షేత్రాల పనులకు దాసుడుగా సైతం మారారు. ఊహకందని కార్యక్రమాలను శ్రీకాకుళంలో అమలు పరిచి.. నాయుడు అంటే తానే అని మరొక్కసారి చాటుకున్నారు. ఇప్పటికే అర్థమైపోయి ఉంటుంది ఈ ఉపోద్ఘాతం అంతా కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గురించే అని.. విమర్శకుల నోళ్లను సైతం తన మార్కు అభివృద్ధితో కట్టిపడేసేలా చేస్తున్న ఈ యువ నాయకుడి ఆలోచనలకూ ఇప్పుడు దేశం మొత్తం ఫిదా అవుతోంది. పార్లమెంట్ సభ్యునిగా బాధ్యత తీసుకుంది మొదలు రామ్మోహన్ నాయుడు మొదటగా చేపట్టిన సంకల్పం విశాఖ రైల్వే జోన్.. ఆ కల.. సాకారం అవుతున్న వేళ.. రైల్వే జోన్ సాధన విషయంలో, శ్రీకాకుళం జిల్లాలో ప్రత్యేకంగా రైల్వేల అభివృద్ధికి అయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిద్దాం.. విశాఖ రైల్వే జోన్.. ఉత్తరాంధ్ర వాసుల కల.. ఫలించిన సందర్భం.. ఈ అంశం కోసం తాను పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన తొలి దఫా నుండే ఈ అంశంపై అనేకసార్లు తన వాణి వినిపించారు. పార్లమెంట్ హౌస్ లోపల, బయట అందుబాటులో ఉన్న వేదికల్లో.. అవసరాన్ని గుర్తించాలని గొంతెత్తారు.. ఆవశ్యకతను అందరు మంత్రులకు వివరించారు. మొత్తంగా తనకు పార్లమెంట్ లో మాట్లాడటానికి అవకాశం వచ్చిన సందర్భంలో 15 సార్లకు పైగా రామ్మోహన్ నాయుడు రైల్వే జోన్ అంశాన్ని



లేవనెత్తారు. గతంలో రైల్వే మంత్రులుగా ఉన్న మల్లిఖార్జున ఖర్గే, సురేష్ ప్రభు, పీయూష్ గోయల్, ప్రస్తుత రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్.. ఇలా అందరి హయాంలోనూ ఈసమస్యను ప్రస్తావిస్తూ ప్రాధాన్యతను తీసుకొచ్చారు.. డిసెంబర్ 29, 2017 నాడు పార్లమెంట్ లో ప్రైవేట్ మెంబర్ బిల్ ప్రవేశపెట్టి దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ అవసరాన్ని గుర్తించేలా చేశారు. ఏప్రిల్ 17, 2018 నాడు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పటికీ ఆమదాలవలస రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం పై రోజంతా నిద్రించి 24 గంటల దీక్ష చేపట్టారు. రైల్వే జోన్ నినాదాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్ళారు. పూర్తి స్థాయి విజయం సాధించే వరకు పోరాటాన్ని ఆపని రామ్మోహన్ నాయుడు.. చివరిగా ఉత్తరాంధ్రకు శు భవార్తను మోసుకొచ్చారు. జూన్ ఒకటవ తేది నుండి అధికారికంగా జోన్ కార్యకలాపాలు ప్రారంభించుకోనుం డటంతో ఇప్పుడు ఆ ఆనందం రెట్టింపు అయింది. జోన్ ప్రకటన విడుదలైనప్పటికీ.. అందులో



శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం నుండి పలాస మధ్య ఉన్న ఏడు రైల్వే స్టేషన్లు లేకపోవడం రామ్మోహన్ నాయుడు ను నిద్రపట్టనివ్వలేదు.. మొండిపట్టు వీడకుండా శ్రమించి.. తన పార్లమెంట్ పరిధిలోని స్టేషన్లు సైతం జోన్ పరిధిలో ఉండేట్టు ఉత్తర్వులు విడుదల అయ్యేవరకు రామ్మోహన్ నాయుడు పోరాటాన్ని ఆపలేదు. చివరికి ఇచ్ఛాపురం, జాడుపూడి, సోంపేట, బారువా, మందస రోడ్, సుమ్మా దేవి, పలాస స్టేషన్లు సైతం దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలోకి మారుస్తూ.. సవరించిన ఉత్తర్వులను ఈ ఏప్రిల్ లో విడుదల చేసింది రైల్వే మంత్రిత్వ శాఖ. రైల్వే జోన్ సాధన అంశంలో రామ్మోహన్ నాయుడు పోరాటం అంతా ఒక ఎత్తు అయితే,.. తన శ్రీకాకుళం జిల్లాలో రైల్వేల అభివృద్ధికి ఈయన చేపట్టిన పోరాటం మరో ఎత్తు.. ఉత్తరాంధ్ర పరిధిలో మరే జిల్లాలోను రైల్వేలలో ఈ స్థాయి అభివృద్ధి లేదు అంటేనే.. రామ్మోహన్ నాయుడు.. రైల్ మోహన్ నాయుడు ఎందుకు అయ్యాడో ఇట్టే స్పష్టం అవుతుంది. ఒక ఆర్టీసీ బస్సు కు అదనంగా ఓ ప్రాంతంలో స్టాప్ సాధించాలంటేనే ఆపసోపాలు పడాలి. సవాలక్ష ప్రయాసలు, ప్రతిపాదనలు, అనుమతులు, ఇంకా అనేకాలు.. అరవై స్పీడులో బ్రేకు వెయ్యగానే ఆగే బస్సు హాల్ట్‌కే ఇన్ని అడ్డంకులు ఉంటే.. వందకుపైగా వేగంతో వెళ్ళే ఓ రైలు.. ఓ స్టేషన్ లో ఆగి.. మళ్ళి ఆ వంద స్పీడును అందుకోవడానికి ఎన్ని పది నిమిషాలకు పైగా సమయం వృథా అవుతుంది. ఈ నిమిషం హాల్ట్ సంపాదించాలంటే ఎంత హడావిడి పడాలో వేరే చెప్పనవసరం లేదు. కేంద్ర రైల్వే శాఖ దగ్గర వినతిని సమర్పించడమే కానీ.. సాధ్యమయ్యేది లేదనేది చాలామంది రాజకీయ నాయకుల వాదన.. అంత కఠినంగా ఉంటాయి ఆ హాల్టు మంజూరు నిబంధనలు. ఇన్ని చిక్కుముడులు ధాటి శ్రీకాకుళం జిల్లాలో రైల్వేల అభివృద్ధికి అవిశ్రాంతంగా శ్రమిస్తూ... ఘనమైన విజయాలు సాధిస్తున్నారు కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి, శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు. హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్‌లో గుణుపూర్ విశాఖ పాసింజర్ రైలు ఆగిందన్నా, మందస రైల్వే స్టేషన్‌లో బెర్హంపూర్ విశాఖ పాసింజర్ రైలు ఆగిందన్నా, పాతపట్నం రైల్వే స్టేషన్లో రాజ్యరాణి ఎక్స్ ప్రెస్ రైలు ఆగిందన్నా దానికి కారణం రామ్మోహన్ నాయుడునే. ఇవే కాదు.. తిలారులో బెర్హంపూర్ విశాఖపట్నం ఎక్స్ ప్రెస్, ఇచ్ఛాపురంలో పూరి అహ్మదాబాద్ ఎక్స్ ప్రెస్, బారువా రైల్వే స్టేషన్ లో భువనేశ్వర్ న్యూ విశాఖపట్నం ఎక్స్ ప్రెస్‌హాల్టులను కల్పించి.. ప్రయాణీకుల వెతలను తీర్చారు. ఇటీవల కాలంలోనే మొత్తంగా ఆరుకు పైగా నూతన హాల్టులను రామ్మోహన్ నాయుడు సాధించారు. ఆంధ్రప్రదేశ్‌లో మరే జిల్లాలో ఈ స్థాయి కేటాయింపులు లేకపోగా.. రామ్మోహన్ నాయుడుకు మాత్రమే ఈ పనితనం ఎలా సాధ్యమైందని మిగిలిన నేతలు సైతం తలలు పట్టుకుంటున్నారు. నూతన హాల్టులే కాదు.. అంతకన్నా అసాధ్యమైన నూతన రైలు సర్వీసునే శ్రీకాకుళం నుండి తిరుపతికి హంసఫర్ రైలు సర్వీసును సాధించిన తెగువ రామ్మోహన్ నాయుడుది. అక్కడితో ఆగకుండా శ్రీకాకుళం నుండి హైదరాబాద్ కు సైతం సర్వీసును చేరువ చేస్తానని హామీ ఇచ్చారు.. అందుకు హోం వర్క్ కూడా గట్టిగానే చేస్తున్నారని సమాచారం. వీటికి తోడుగా విశాఖ రైల్వే జోన్ సాధన, రైల్వే జోన్ లో పలాస నుండి ఇచ్ఛాపురం వరకు ఉన్న స్టేషన్ లను అదనంగా బదిలీ చెయ్యడం, 100 కోట్ల అంచనాలతో శ్రీకాకుళం, నౌపాడ, పలాస, ఇచ్ఛాపురం లలో నాలుగు అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి జిల్లాలో రైల్వేల అభివృద్ధిలో ఓ విప్లవంగా దూసుకెల్తోంది. మరోవైపు లెవల్ క్రాసింగ్‌లే లేని జిల్లాగా శ్రీకాకుళం మారిన ఆశ్చర్యపోనవసరం లేదు. ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి దశాబ్దాల కల పలాస కాశీబుగ్గ ఆర్వోబి కోసం 46.64 కోట్ల మంజూరు, తాళభద్ర ఆర్వోబి కోసం ఏభై కోట్ల పూర్తి నిధుల మంజూరు అయ్యాయి. మరోవైపు జిల్లా వ్యాప్తంగా 54 కొత్త రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టనుండగా.. ఇందులో 22 టెండర్ దశలో ఉన్నాయి. ఇందుకోసం 3300 కోట్ల రూపాయల నిధులు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఆర్వోబిలను రానున్న రెండేళ్లలో పూర్తి చెయ్యడానికి కార్యాచరణ సిద్ధం కాగా.. ఇవి పూర్తి కాగానే ఇబ్బందులు లేని ప్రయాణాలను, వేగవంతమైన కనెక్టివిటిని శ్రీకాకుళం ప్రజలు, ఉత్తరాంధ్ర వాసులు చూడనున్నారు.

# ఉత్తరాంధ్ర చిరకాల స్వప్నం సాకారం

* దక్షిణ కోస్తా రైల్వే జోన్‌తో అభివృద్ధికి నూతన శకం * డబుల్ ఇంజన్ సర్కార్' సంకల్పానికి ప్రతీకగా విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ప్రారంభం * ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు దూరదృష్టి ఫలితమే ఈ చారిత్రక ఘట్టం
* రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపిన మంత్రి అచ్చెన్న



**శ్రీకాకుళం, మే 31(వార్త):** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల ఆకాంక్ష, మూడు తరాల పోరాటాల ఫలితంగా విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ సోమవారం నుంచి అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించనుండటం చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఇది కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాదని, ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో సువర్ణ అధ్యాయానికి నాంది పలికే మైలురాయని ఆయన అభివర్ణించారు. దీర్ఘకాలంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు చేసిన నిరంతర ఉద్యమాలకు ఇది విజయ చిహ్నమని మంత్రి తెలిపారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని 'డబుల్ ఇంజన్ సర్కార్' కృషి వల్లే ఈ మహత్తర లక్ష్యం సాకారమైందన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో రైల్వే జోన్ అంశాన్ని చేర్చేందుకు కృషి చేసిన తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీల పాత్రను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధికి కొత్త దిశ దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుతో పరిపాలనా వికేంద్రీకరణకు బలమైన పునాది పడటమే కాకుండా, రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణ, కొత్త ప్రాజెక్టుల అమలు, సరకు రవాణా సామర్థ్యాల పెంపు, పారిశ్రామిక పెట్టుబడుల ఆకర్షణకు విస్తృత అవకాశాలు ఏర్పడనున్నాయని మంత్రి వివరించారు. విశాఖపట్నాన్ని దేశంలోని ప్రముఖ రవాణా, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దే ప్రక్రియలో ఈ జోన్ కీలక పాత్ర పోషించనుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక యువతకు మరింత ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో విశాఖపట్నంలో ప్రత్యేక రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో విశాఖ కేంద్రంగా బుల్లెట్ రైలు ప్రాజెక్టు రూపుదిద్దుకునే అవకాశాలపై కేంద్ర రైల్వే శాఖ చేసిన ప్రకటన ఉత్తరాంధ్ర ప్రజల్లో కొత్త ఆశలను నింపిందన్నారు. ఎర్రన్నాయుడు కలకు నేడు రూపం దక్షిణ కోస్తా రైల్వే జోన్ సాధన అని తెలిపారు. ఎర్రన్నాయుడు చేసిన పోరాటం చిరస్మరణీయమని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. విశాఖపట్నం కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు కోసం పార్లమెంట్‌లో పలుమార్లు గళమెత్తిన ఎర్రన్నాయుడు, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది అత్యవసరమని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని అన్నారు. రైల్వే మౌలిక వసతుల విస్తరణ, కొత్త రైళ్ల మంజూరు, ఉపాధి అవకాశాల పెంపు కోసం ఆయన చేసిన కృషి ఉత్తరాంధ్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షను జాతీయ స్థాయిలో ప్రతిధ్వనింపజేసిన ఎర్రన్నాయుడు కల నేడు సాకారం కావడం గర్వకారణమని మంత్రి తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరికను నెరవేర్చి దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు కార్యరూపం దాల్చిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లకు తెలుగు ప్రజల తరఫున మంత్రి అచ్చెన్నాయుడు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం ఉత్తరాంధ్ర అభివృద్ధికి నూతన యుగానికి నాంది. ఇది ప్రాంతీయ ఆకాంక్షల విజయమే కాకుండా, సమగ్ర అభివృద్ధి దిశగా భారత రైల్వే చరిత్రలో నిలిచిపోయే ఘట్టం" అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.




### నేడు సౌత్ కోస్ట్ రైల్వే జోన్
## సరిహద్దు ప్రారంభం
### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు రాక

**ఇచ్ఛాపురం మే 31 (వార్త):** ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం సాకారం అయ్యే వేళ, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, శాసనసభ్యులు బెందాళం అశోక్, ఇతర ప్రముఖుల సమక్షంలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ సరిహద్దు ప్రారంభ మహోత్సవం సోమవారం జరగనుంది. ఇచ్ఛాపురం నియోజకవర్గ సరిహద్దు ఒడిశా బోర్డర్‌లో స్వాగతం ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 8:30 గంటలకు నేషనల్ హైవే వద్ద గల స్కై డ్రాప్ వాటర్ ప్లాంట్ వద్దకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ చేరుకోగలరని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం నుండి ఆదేశాలు అందాయి. ఉదయం 8:30కి స్కై డ్రాప్ వాటర్ ప్లాంట్ వద్ద నుండి అమీన్ సాహెబ్ పేట బార్డర్ (నేషనల్ హైవే మీదుగా) చేరుకుని, ఎల్ మార్క్స్ థియేటర్ వద్ద శిలాఫలక ఆవిష్కరణ చేపడతారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## శ్రీకాకుళం

## శ్రీముఖలింగంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి


**జలుమూరు, మే 31(వార్త):** శ్రీముఖలింగం గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, వెంటనే శుభ్రత పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలోని కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజులుగా కాలువలను సక్రమంగా శుభ్రం చేయకపోవడంతో మురుగు నిల్వలు పెరిగి దోమలు అధికంగా వ్యాపిస్తున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. దీంతో వైరల్ జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన వీధులతో పాటు కాలనీ ప్రాంతాల్లో కూడా చెత్త పేరుకుపోవడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. గ్రామంలో ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు నిర్వహించి కాలువలను శుభ్రపరచాలని, చెత్త తొలగింపుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. ఈ సమస్యపై ఎంపీడీవో బి. చిన్నమ్మడు దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన, గ్రామంలో పారిశుద్ధ్య పనులు ప్రతిరోజూ నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలువల శుభ్రత, చెత్త తొలగింపుపై సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సంతబొమ్మాళి, మే 31(వార్త):** మూలపేట గ్రామానికి చెందిన దారపు రాజు (27) అనే వివాహితుడు రోడ్డు ప్రమాదంలో ఆదివారం మృతి చెందాడు. దారపు రాజుకు కోటబొమ్మాళి గ్రామానికి చెందిన దీపికతో మే 10వ తేదీన వివాహం జరిగింది. కోటబొమ్మాళిలో తన అత్తారింటికి భార్య దీపికతో కలిసి ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనంపై వెళ్లారు. తిరిగి ద్విచక్ర వాహనం మీద స్వగ్రామం మూలపేట రావడానికి బయలుదేరగా సవర పేట జంక్షన్ వద్ద విద్యుత్ స్తంభానికి ఢీకొని అక్కడికక్కడే రాజు మృతి చెందాడు. అప్పుడే వెళ్లిన భర్త మరణ వార్త విని భార్య దీపిక కన్నీరు మున్నీరైంది. ఇరు కుటుంబాలలో బంధువుల్లో , గ్రామస్తుల్లో విషాదఛాయలు నెలకొన్నాయి. సంతబొమ్మాళి ఎస్సై వై. సింహాచలం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రిటైర్డ్ ప్రొఫెసర్ మాలతి హరికృష్ణ ఆకస్మిక మృతి



**మెళియాపుట్టి, మే 31 (వార్త):** పెద్ద పద్మపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్, మాలతి హరికృష్ణ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం వేకువ జామున మృతి చెందారు. ఈయన గొప్పిలి గ్రామంలో జన్మించి విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో ఉన్నత చదువులు అదే యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించారు. ఉన్నత విద్యావేత్తగా హరికృష్ణ గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేశారు. రిటైర్డ్ ప్రొఫెసర్ మాలతి హరికృష్ణ మృతదేహానికి పెద్దపద్మపురం గ్రామంలో ఆదివారం అంతిమ యాత్ర నిర్వహించారు. ఆయన ఆకస్మిక మృతి చెందడం పట్ల గొప్పిలి, పెద్ద పద్మాపురం, చుట్టుప్రక్కల గ్రామ ప్రజానీకంతో పాటుగా మండల ప్రజానీకం, పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## ప్రతి విషయంపై అవగాహన అవసరం



**మెళియాపుట్టి, మే 31 (వార్త):** విద్యార్థులు పాఠశాలకు వెళ్లి చదువు నేర్చుకోవడంతో పాటు ప్రతి అంశంపై అవగాహన పెంపొందించు కోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఉపాధ్యాయులు భాస్కరరావు అన్నారు. మెళియాపుట్టి మండల కేంద్రంలో గల స్థానిక గ్రంథాలయ అధికారిని అనురాధ నేతృత్వంలో వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఆదివారం పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ రావు, శివాని పాణిగ్రహి, సహాయకురాలు హేమలత రిడర్స్ మణికంఠ పవన్, విద్యార్థులు తదితరులున్నారు.

## విద్యార్థికి సన్మానం



**మెళియాపుట్టి, మే31 (వార్త):** జలక లింగుపురం గ్రామానికి చెందిన బొల్లా వెంకటకృష్ణ ఏపీఆర్జేసీ ప్రవేశ పరీక్షలలో రాష్ట్రస్థాయిలో 1700 ర్యాంక్ సాధించి కృష్ణాజిల్లా, నిమ్మకూరు ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో సీటు సంపాదించాడు. ఆదివారం ఆ విద్యార్థిని మెళియాపుట్టి మండల జనసేన పార్టీ నాయకులు దుక్క బాలరాజుతో పాటు పార్టీ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు రాణా జనార్ధన రావు, పత్రి మణికంఠ, మజ్జి సతీష్, కూరమణ పాపారావు, కాకి సోమేశ్వర రావు, నక్క గణపతి రావు, గుమ్మడి చంద్రయ్య, రుంకు ఢిల్లేశ్వరరావు, రాణా జ్యోతిరామ్, సేనాపతి తిరుమలరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ



**సారవకోట, మే 31 (వార్త):** ద్విచక్ర వాహనదారులు తమ భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సారవకోట ఏఎస్ఐ కృష్ణారావు సూచించారు. ఆదివారం సారవకోటలో పోలీసులు ప్రత్యేక వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారు, వాహనాలకు సంబంధించిన పూర్తి పత్రాలు లేని వారిని గుర్తించి అపరాధ రుసుం విధించారు. ఏఎస్ఐ కృష్ణారావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం తగ్గించేందుకు హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని తెలిపారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, బీమా తదితర పత్రాలను ఎల్లప్పుడూ వెంట తీసుకెళ్లాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి

**సారవకోట, మే 31 (వార్త):** సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆధ్యాత్మిక ప్రవచనకర్త నికేతన్ స్వామి సూచించారు. ఆదివారం కిన్నెరవాడ గ్రామంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన ఆధ్యాత్మిక సత్సంగ కార్యక్రమంలో ఆయన పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచంలోని అన్ని ధర్మాల కంటే హిందూ ధర్మం గొప్పదని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలు సనాతన ధర్మానికి మూలస్తంభాలని తెలిపారు. యువత ధార్మిక విలువలను తెలుసుకుని వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు. ధర్మాన్ని కాపాడటం అంటే కేవలం పూజలు చేయడం మాత్రమే కాకుండా, మంచి ఆలోచనలు, సన్మార్గం, పరస్పర గౌరవం పాటించడం కూడా ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిద్దయ్య స్వామి పాల్గొన్నారు.



# వాహనాల తనిఖీల్లో పత్రాలు లేని వాహనాల సీజ్

### పెద్ద రెల్లి వీధిలో రెండవ పట్టణ పోలీసుల కార్డన్ సెర్చ్

**శ్రీకాకుళం, మే 31 (వార్త):** శ్రీకాకుళం పట్టణ పరిధిలోని పెద్ద రెల్లి వీధిలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు గంజాయి , మద్యం, ఇతర అనధికార పేలుడు పదార్థాలు అక్రమ నిల్వలు, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిఘా పెంచాలని ఉద్దేశంతో శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం శ్రీకాకుళం రెండవ పట్టణ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఈశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో శ్రీకాకుళం సబ్ డివిజన్ పరిధిలో గల పోలీసులు పాల్గొని ఆ ప్రాంతంలోని ఇళ్లు, వీధులు, ఖాళీ స్థలాలు, పార్కింగ్ ప్రాంతాలను తనిఖీ చేయడంతో పాటు కొత్త, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను పరిశీలించారు. గంజాయి, మద్యం అక్రమ నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, ఇతర పత్రాలు మరియు ఇతర అవసరమైన రికార్డులను తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు, రికార్డులు 10 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేశారు.






సంబంధిత వాహన యజమానులకు అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించడంతో పాటు మోటారు వాహనాల చట్టం ప్రకారం తదుపరి చర్యలు చేపట్టబడుతున్నాయి అని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఈశ్వర రావు మాట్లాడుతూ, నేరాల నివారణ, గంజాయి, మద్యం అక్రమ నిల్వలను అరికట్టి, చోరీలకు గురైన వాహనాల గుర్తింపు, అక్రమ కార్యకలాపాల అరికట్టడమే ఈ ఆపరేషన్ ఉద్దేశమని తెలిపారు. ప్రజలు తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడురాదని,అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పట్టణ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇలాంటి ప్రత్యేక తనిఖీలు, కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

### రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి,నేర ప్రవృత్తికి స్వస్తి పలికి, సత్ప్రవర్తనతో నడుచుకోవాలని జిల్లాలో గల రౌడీ షీటర్లకు పోలీసు అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీసుల సూచనలు, ఆదేశాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదివారం పలు పోలీసు స్టేషను పరిధిలో రౌడీ షీటర్లకు పోలీసు అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొనడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఎటువంటి కారణాలు లేకుండా ఘర్షణలు సృష్టించిన ప్రతి ఒక్కరిపై పోలీస్‌ల నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# ఓటర్ల జాబితా వడపోతపై అప్రమత్తంగా ఉండాలి

**సోంపేట, మే 31 (వార్త):** కేంద్ర ఎన్నికల సంఘం గడచిన కొన్నేళ్లుగా ఓటర్ల జాబితాను వడబోస్తూ తాజా జాబితా రూపకల్పనపై వివిధ రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైసిపి బూత్ లెవెల్ ఏజెంట్లకు ఆ పార్టీ శిక్షణా తరగతుల ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి వివరించారు. ఈ మేరకు ఇచ్ఛాపురం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం సోంపేటలో జరిగిన అవగాహన కార్యక్రమం పార్టీ ప్రముఖుల ఆధ్వర్యంలో కొనసాగింది. జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ, జిల్లా వైసీపీ కన్వీనర్ ధర్మాన కృష్ణ దాస్, ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో బిఎల్ఏలకు పూర్తి అవగాహన కల్పించారు. 2002-2025 ఓటర్ల డేటా ప్రాతిపదికన ప్రస్తుతం నిజమైన ఓటర్లను గుర్తించి 2026 లో తుది జాబితా రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం నుంచి బిఎల్వోలు ప్రతి కుటుంబానికి వెళ్లి దరఖాస్తు పత్రాలు అందించి వాటిని పూర్తి చేసిన తర్వాత స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఇటువంటి దశలో ఓటర్లకు సాంకేతికంగా సహకరించాల్సిన అవసరం బి ఎల్ ఏ ల పై ఉందని అన్నారు. ప్రతి సచివాలయంలో గల బిఎల్ఓ లతో బిఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎక్కడ ఏ ఓటర్ కు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 70 శాతం ప్రక్రియ పూర్తయిందని వివరించారు. ఈ ప్రక్రియ ఐదు దశలలో జరుగుతుందని అన్నారు. ప్రీ అన్యుమరేషన్,




అన్యుమరేషన్, డ్రాఫ్ట్ రోల్, అబ్జెక్షన్స్, ఫైనల్ ఎలక్ట్రాల్ రోల్ దశలలో పూర్తి చేస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియ పై పూర్తి అవగాహనతో రానున్న రోజుల్లో మీ మీ పరిధిలో అంకితభావంతో పనిచేసే నిజమైన ఓటర్లు తొలగిపోకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, ఇచ్ఛాపురం ఎంపీపీ బోర పుష్ప, కవిటి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, జడ్పిటిసి తడక యశోద, ఇప్పిలి కృష్ణారావు, నర్తు నరేంద్ర యాదవ్, జక్కం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ర్యాలీని విజయవంతం చేయాలి

**ఇచ్ఛాపురం, మే 31 (వార్త):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా పిలుపుతో ఇచ్ఛాపురం నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు నర్తు ప్రేమ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చేపడుతున్న ర్యాలీని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు నర్తు ప్రేమ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ ఉపాధ్యాయ నియామక అక్రమాలకు నిరసనగా జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గాలకు చెందిన ఇంచార్జిలు పాల్గొంటారన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం నాలుగు మండలాలు ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, సామాజిక మాధ్యమాల ప్రతినిధులు, కార్యకర్తలు విధిగా పాల్గొనాలని కోరారు.

## దాసన్న కోనేరు గట్టు ఆక్రమణపై
# రైతుల ఆందోళన

*** జేసీబీతో గట్టు తొలగించి పొలంలో కలిపేశారని ఆరోపణ * తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్థులు**



**జలుమూరు, మే31 (వార్త):** జలుమూరు మండలం జలుమూరు పంచాయతీ పరిధిలోని కోనసిమాంద్రిపేట గ్రామంలో దాసన్న కోనేరు గట్టును అక్రమంగా జేసీబీతో తవ్వించి పొలంలో కలిపివేశారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై గ్రామానికి చెందిన పలువురు రైతులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని కోరారు. గ్రామస్థుల వివరాల ప్రకారం, అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దాసన్న కోనేరు గట్టును జేసీబీ సహాయంతో తొలగించి తన పొలంలో కలుపుకున్నాడని తెలిపారు. ఈ గట్టు వర్షాకాలంలో నీటి ప్రవాహాన్ని నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రస్తుతం అది లేకపోవడంతో దిగువ ప్రాంతాల్లోని పొలాలకు నీరు చేరి రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత వ్యక్తిని ప్రశ్నించగా, “దిక్కున్న దగ్గర చెప్పుకోండి” అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడమే కాకుండా హెచ్చరికలకు కూడా పాల్పడుతున్నాడని గ్రామస్థులు వాపోతున్నారు. ప్రభుత్వ భూములు, చెరువుల గట్లు, నీటి మార్గాలను ఆక్రమించడం వల్ల భవిష్యత్తులో తీవ్ర సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫిర్యాదు అందుకున్న తహసీల్దార్ సంఘటన స్థలాన్ని పరిశీలించినట్లు గ్రామస్థులు తెలిపారు. సంబంధిత అధికార యంత్రాంగం వెంటనే స్పందించి ఆక్రమణలపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో దాసన్న కోనేరు గట్టును పునరుద్ధరించి నీటి పారుదల వ్యవస్థను పరిరక్షించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మెగా డీఎస్సీపై వైసీపీది తప్పుడు ప్రచారం

**ఇచ్ఛాపురం, మే31(వార్త):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ పరీక్షలపై వైసీపీ నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలు, అసత్య ప్రచారాలను తెలుగుయువత తీవ్రంగా ఖండిస్తోందని తెలుగుయువత ఇచ్ఛాపురం నియోజకవర్గ అధ్యక్షులు కాళ్ల జైదేవ్ అన్నారు. ఇచ్ఛాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది అభ్యర్థులు కష్టపడి పరీక్షలు రాసి తమ ప్రతిభతో ఉద్యోగాలు సాధించారని తెలిపారు.




అటువంటి అభ్యర్థుల కృషిని అవమానించే విధంగా పరీక్షల నిర్వహణపై అనవసర అనుమానాలు సృష్టించడం వైసీపీ నాయకుల రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు. మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణలో బయోమెట్రిక్ ధృవీకరణ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, కంప్యూటర్ ఆధారిత పరీక్షా విధానం వంటి పలు పారదర్శక చర్యలు అమలు చేశారని పేర్కొన్నారు. అయినప్పటికీ ఎటువంటి ఆధారాలు లేకుండా యువతలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేయడం దురదృష్టకరమన్నారు.గత ఐదేళ్లలో నిరుద్యోగ యువతను నిరాశకు గురిచేసిన వైసీపీ నాయకులు, నేడు వేలాది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల ఆనందం, వారి కుటుంబాల సంతోషం ప్రతిపక్ష నాయకులకు కనిపించడం లేదని అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థులందరికీ తెలుగుయువత తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా యువత సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డ హరిబాబు, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ సంతోష్ పట్నాయక్, అశోక్ బైసోయి, నర్తు అప్పారావు, కడియాల వెంకటరావు, మాదిన ప్రదీప్, మద్దిల ఆనంద్, పూనా రవి, ఈగల సంతోష్, సాడి ఢిల్లీ, ఆసి ధర్మ, కోయిల రామారావు తదితర తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూరా మహేశ్వరరావుకు సన్మానం

**జలుమూరు, మే 31(వార్త):** శ్రీముఖలింగేశ్వర ఆలయ ఎండోమెంట్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహించిన సూరా మహేశ్వరరావు పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ఎండోమెంట్ ఈవో ఏడుకొండలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అర్చకులు, గ్రామ పెద్దలు, బంధువులు పాల్గొని మహేశ్వరరావుకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మహేశ్వరరావును పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించి సేవలను కొనియాడారు. మహేశ్వరరావు అన్నయ్య, టెలికమ్యూనికేషన్స్ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన సూరా సూర్యారావు మాట్లాడుతూ, తన తమ్ముడు ఆలయానికి, ఎండోమెంట్ శాఖకు ఎంతో సేవ చేశారని తెలిపారు. అయితే ఆయన చేసిన సేవలకు తగిన గుర్తింపు, జీతభత్యాలు పూర్తిస్థాయిలో అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్చక సంఘ అధ్యక్షుడు నాయుడుగారి రాజశేఖర్ మాట్లాడుతూ, మహేశ్వరరావు సేవాభావంతో పనిచేసి అందరి అభిమానాన్ని పొందారని అన్నారు. ఎండోమెంట్ ఈవో ఏడుకొండలు మాట్లాడుతూ, మహేశ్వరరావు కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.



## నరసన్నపేటలో అధ్వానంగా డ్రైనేజీలు

**నరసన్నపేట, మే 31(వార్త):** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో డ్రైనేజీల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని 20 వార్డుల్లో డ్రైనేజీలు పూర్తిగా అధ్వాన స్థితికి చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోతున్నారు. గత ఐదు నుంచి ఆరు సంవత్సరాలుగా డ్రైనేజీలకు సరైన శుభ్రపరిచే పనులు చేపట్టలేదని, కనీసం బ్లీచింగ్ చల్లడం వంటి పారిశుద్ధ్య చర్యలు కూడా సక్రమంగా నిర్వహించడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోందని చెబుతున్నారు. మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్య భయంతో జీవిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని, దోమల కారణంగా వైరల్ జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన నేపథ్యంలో నరసన్నపేటలో కూడా పర్యటించి పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. డ్రైనేజీల శుభ్రపరిచే పనులను తక్షణమే చేపట్టి బ్లీచింగ్, ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# పాతపట్నం టీడీపీలో..

# ఏం జరుగుతోంది?

*** నాటి 26 వేల ఓట్ల జ్వాల.. ఇప్పుడు క్యాడర్ చల్లారిందా? * మహానాడులో వెలుగులోకి వచ్చిన పాతపట్నం టీడీపీ అసలు బలం * పసుపు కండువాల్లో వలసల రాజకీయాలు * ఒరిజినల్ క్యాడర్ ఆవేదన * పాతపట్నం కూటమిలో గ్రూపుల గర్జన * గతంలో జెండా మోసిన వారికి గుర్తింపు లేదనే అసంతృప్తి * పార్టీలో రెండు పవర్ సెంటర్లు * ఎవరికి వారు కార్యక్రమాల నిర్వహణ * 2029కి ప్రమాద సంకేతాలా?**



కొత్తూరు, మే 31 (వార్త): రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన హైబ్రిడ్ మహానాడు కార్యక్రమం జిల్లాలోని పాతపట్నం నియోజకవర్గంలో మాత్రం కొంత వెనుకబడిందనే చెప్పొచ్చు. ఎందుకంటే 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతిపై తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దాదాపు 26 వేల పైచిలుకు ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. పాతపట్నం రాజకీయ చరిత్రలో ఇది ఒక రాజకీయ ప్రభంజనంగా కూడా చెప్పొచ్చు. అయితే తాజాగా నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమం ఆ భారీ విజయానికి పూర్తి విరుద్ధమైన దృశ్యాన్ని చూపించింది. నియోజకవర్గంలోని ఐదు మండలాలలో పన్నెండు క్లస్టర్లు ఉండగా వాటి పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివస్తారని పార్టీ వర్గాలు భావించగా... వేదిక వద్ద కనిపించిన ఆ జనసంచారం మాత్రం ఆశించిన స్థాయికి చాలా దూరంగా ఉండటం ఇప్పుడు రాజకీయ చర్చకు కేంద్రబిందువైంది. ఇప్పుడు ఈ నియోజకవర్గంలో ఒకే ఒక్క ప్రశ్న హాట్ టాపిక్‌గా మారింది. గత ఎన్నికల్లో కూటమికి చరిత్రాత్మక మెజార్టీ కట్టబెట్టిన ఓటర్లు, కార్యకర్తలు నేడు ఈ పార్టీ కార్యక్రమాల్లో ఎందుకు కనిపించడం లేదు? ఎన్నికల సమయంలో కనిపించిన క్యాడర్ ఉత్సాహం, నాయకత్వంపై ఉన్న నమ్మకం ఇప్పుడు ఎందుకు తగ్గిపోయింది. క్షేత్రస్థాయిలో సమన్వయ లోపమా లేక నాయకులలో అంతర్గత విభేదాల ప్రభావమా అనే ప్రశ్నలు నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. పార్టీకి చారిత్రాత్మక విజయాన్ని అందించిన కార్యకర్తలు ఇప్పుడు పక్కకు నెట్టబడ్డారనే అసంతృప్తి బహిరంగంగానే వినిపిస్తోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసులు ఎదుర్కొని, పార్టీ కోసం పోరాడిన నిజమైన తెలుగుదేశం కేడర్‌ను పక్కనపెట్టి... అధికారం వచ్చిన తర్వాత పార్టీలో చేరిన కొత్త వలస నాయకులకు ప్రాధాన్యత పెరిగిందనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో కొన్ని కాంట్రాక్టులు, పదవులు, అధికార వర్గాల్లో పలుకుబడి, అలాగే కొత్తగా చేరిన వారికే దక్కుతున్నాయనే భావన, పార్టీ కోసం కష్టపడ్డ పాత కార్యకర్తల్లో అసహనాన్ని పెంచుతోంది. "జెండా మోసిన వారికి గుర్తింపు లేదు" అనే మాట ఇప్పుడు గ్రామస్థాయి సమావేశాల్లోనే కాకుండా పార్టీ అంతర్గత చర్చల్లోనూ వినిపిస్తోంది.



ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కూటమి రాజకీయాలు పాతపట్నంలో కొత్త మలుపులు తిరుగుతున్నాయి. కేవలం టీడీపీ నాయకులే కాదు... ఈసారి 2029 ఎన్నికల్లో జనసేన, బీజేపీ నేతలు కూడా సీటు కోసం గట్టిగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. కూటమి తరఫున పోటీకి పలువురు ఆశావహులు సిద్ధమవుతుండటంతో భవిష్యత్తులో అధిష్ఠానంపై ఒత్తిడి పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే చివరకు అవకాశం దక్కేది ఒక్కరికే కావడంతో... మిగతా వర్గాలు ఎంతవరకు సహకరిస్తాయనేది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది.

## వైఎస్సార్‌సీపీ ఓటు బ్యాంక్ ఇంకా పదిలమేనా?



ఇదే సమయంలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి వర్గం క్షేత్రస్థాయిలో ఇంకా బలంగానే ఉంది. ప్రస్తుతం అధికార తేదేపా లో కొందరు వేరే పార్టీ నుంచి కలుస్తున్న వారిలో బలమైన నాయకులు మాత్రం ఇంతవరకు కలవలేదు. కలిసిన కొందరు నాయకులు మాత్రం ఎందుకు కలిశామా అని అనుకుంటున్నారని గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం కూటమిలోని అంతర్గత విభేదాలు, కార్యకర్తల్లో అసంతృప్తి ఇలాగే కొనసాగితే అది వ్యతిరేక ఓటింగ్‌గా మారే ప్రమాదం ఉందని వస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాదు 2029 ఎన్నికల్లో కూడా ఘోర పరాజయం తప్పదని రాజకీయ వర్గాలు హెచ్చరిస్తున్నాయి.

## అధిష్ఠానం స్పందించకపోతే ప్రమాద ఘంటికలే..

స్థానికంగా అవకాశవాద రాజకీయాలు పెరుగుతున్నాయనే భావన కూటమి శ్రేణుల్లో అసహనాన్ని రగిలిస్తోంది. ఇప్పటికైనా పార్టీ అధిష్ఠానం జోక్యం చేసుకుని గ్రూపు రాజకీయాలకు చెక్ పెట్టి, మొదటి నుండి పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. లేనిపక్షంలో... ఒకప్పుడు 27 వేల మెజార్టీతో సంచలనం సృష్టించిన పాతపట్నం... 2029 నాటికి కూటమికి రాజకీయ హెచ్చరికగా మారినా ఆశ్చర్యపోనక్కర్లేదనే అభిప్రాయం బలపడుతోంది.


## టీడీపీలో రెండు పవర్ సెంటర్లు...


ప్రస్తుతం పాతపట్నం టీడీపీలో గ్రూపు రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని స్థానిక రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఒకవైపు సీనియర్ నేత కలమట వెంకటరమణ వర్గం, మరోవైపు ప్రస్తుత ఎమ్మెల్యే ఎంజీఆర్ వర్గం వేర్వేరుగా రాజకీయాలు నడుపుతున్నాయనే చర్చ కూడా బలపడుతోంది. మహానాడు వంటి కీలక వేదికలపై కూడా ఈ రెండు వర్గాలు కలిసికట్టుగా కనిపించకపోవడం పార్టీ భవిష్యత్తుపై అనుమానాలు పెంచుతోంది. "ఎవరి దారి వారిదే" అన్నట్టుగా కొనసాగుతున్న ఈ అంతర్గత పోరు రాబోయే ఎన్నికల్లో పార్టీకి మైనస్ అయ్యే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పటికే 2029



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం







PROCEEDINGS OF THE ASSISTANT DIRECTOR,
DISTRICT SURVEY AND LAND RECORDS, SRIKAKULAM
PRESENT: SMT M.JOSHILA, B.A., B.L.,

***

Rc.No.A1/443/2020 29-05-2026

Sub: S&LRS Department –Drafting of Village Surveyors and team– to conduct Resurvey pertaining to Thodata village of Amadalavalasa Mandal of Srikakulam included in Phase-B" Resurvey – Srikakulam District – Regarding.

Ref:-1-As per Note orders of the Director of Survey, S&LRS., AP.Mangalagiri.
2. As per Note orders the Joint Collector, Srikakulam.

***

ORDER:-

In the reference the Director of Survey, Settlements and Land Records, AP Mangalagiri has issued instructions to start survey in Thodata village of Amadalavalasa mandal of Srikakulam District.

In view of the following team are deployed to conduct resurvey in Thodata village of Amadalavalasa Mandal of Srikakulam district for an extent of Ac.532.48 cents.

| S.No. | Name of the employee | Designation | Present working | Cell No. |
|---|---|---|---|---|
| 1 | Kum S.Himabindu | Village Surveyor | Thotada-Amadalavalasa(M) | 8679795514 |
| 2 | Sri Ch.Murali | Village Surveyor | Uppinivalasa-Burja Mandal | 8688067946 |
| 3 | Sri P.Dilleswararao | Village Surveyor | Karagam-Burja Mandal | 9642045712 |
| 4 | Sri V.Ramki | VRO | Thotada, Amadalavalasa | 9866701352 |

In this regard the deployed staff are directed to attend resurvey in Thodata village which was included in Phase-S Resurvey work, concerned Mandal Surveyor should allot a rover for Ground Truthing teams.

In this connection concerned Deputy Inspector of Survey, Mandal Surveyor are hereby instructed to monitor the survey work in Thodata village and submit daily progress t this office.

The deployed village Surveyors are directed to report before the concerned officers for said work.

The officers concerned are requested to relieve the individuals immediately.

The concerned Mandal Parishad Development Officers are requested to take necessary action.

M. Joshla
[illegible]STANT DIRECTOR

[illegible]
Copy to the RDO's concerne[illegible]
Copy to the Tahalidars conce[illegible]ation.
Copy to the MPDO concerned for in[illegible]ion.

☀ కొత్తరోడ్డు రైతుల కలను నిజం చేసిన ఎమ్మెల్యే కూన రవి కుమార్ ☀ సర్వే నెంబర్ 121 భూ సమస్య పరిష్కారానికి సర్వే ☀ ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం ☀ హర్షం వ్యక్తం చేసిన కొత్త రోడ్డు రైతులు



## వందేళ్ల భూ సమస్య పరిష్కారం దిశగా..

# చారిత్రాత్మక అడుగు

**శ్రీకాకుళం, మే 31 (వార్త):** ఆమదాలవలస నియోజకవర్గ చరిత్రలో ఎన్నో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న కొత్తరోడ్డు ప్రాంతంలోని తోటాడ రెవెన్యూ గ్రామం, మహాసాహెబ్ పేట పరిధిలోని సర్వే నెంబర్ 121 భూ సమస్య పరిష్కార దిశగా చారిత్రాత్మక పరిణామం చోటుచేసుకుంది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు కూడా పూర్తి స్థాయి భూ సర్వే జరగని ఈ ప్రాంత రైతుల సమస్యను ఎమ్మెల్యే కూన రవికుమార్ చిత్తశుద్ధితో అధ్యయనం చేసి పరిష్కారం దిశగా నడిపించారు.

తరాలు మారినా పరిష్కారం కాని సమస్య..

దశాబ్దాలు గడిచాయి... ప్రభుత్వాలు మారాయి... రాజకీయ నాయకులు మారారు... తరాలు మారాయి... కానీ కొత్తరోడ్డు ప్రాంత రైతుల భూ సమస్య మాత్రం అలాగే మిగిలిపోయింది. భూములపై స్పష్టత లేకపోవడం వల్ల వేలాది కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. భూ హక్కులు, నిర్మాణ అనుమతులు, విద్యుత్ కనెక్షన్లు వంటి ప్రాథమిక అంశాల్లో కూడా ప్రజలు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.



### రైతుల బాధను అర్థం చేసుకున్న ప్రజానాయకుడు కూన

ఎన్నికల ముందు కొత్తరోడ్డు ప్రాంతానికి వెళ్లిన కూన రవికుమార్‌ను రైతులు, స్థానిక పెద్దలు కలిసి తమ భూ సమస్యను వివరించారు. వారి బాధను శ్రద్ధగా విన్న 'మీ సమస్య పరిష్కారం కోసం నేను మీకు అండగా ఉంటాను" అని మాట ఇచ్చారు. ఎమ్మెల్యే అయిన తర్వాత ఆ మాటను నిలబెట్టుకున్నారు. తోటాడ, అక్కివరం గ్రామాల్లో ప్రజలు, రైతులు, అధికారులతో పలుమార్లు సమావేశాలు ఏర్పాటు చేసి ఇక్కడి పరిస్థితులపై చర్చించారు.

### రికార్డుల అధ్యయనం..

సమస్య మూలాలను తెలుసుకునేందుకు అందుబాటులో ఉన్న ప్రతి రికార్డును ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవి కుమార్ అధ్యయనం చేశారు. ఈ భూములు వాస్తవానికి "జిరాయితీ భూములు" అని గుర్తించారు. జిల్లా కలెక్టర్‌కు సమగ్ర వివరాలతో వినతిపత్రం సమర్పించారు. భూముల అసలు స్వరూపాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సర్వే నెంబరు 121లో రిమార్కు కాలంలో ఉన్న నాట్ టేకెన్ ఓవర్ అని నమోదై ఉండటంతో దశాబ్దాలుగా సబ్ డివిజన్ జరగలేదు. రైతులు, భుక్తా, బావాజీ వర్గాల మధ్య సెటిల్మెంట్ పూర్తికాకపోవడం వల్ల అప్పట్లో ఈ భూములను ఆ విధంగా నమోదు చేశారని ఎమ్మెల్యే స్పష్టమైన ఆధారాలతో అధికారులకు వివరించారు. ఈ అంశంపై అనేక మంది అధికారులకు కూడా పూర్తి అవగాహన లేకపోయిన పరిస్థితిలో ఎమ్మెల్యే గారి పరిశోధన సమస్య పరిష్కారానికి కీలకంగా మారింది.

### ప్రభుత్వ స్థాయిలో నిరంతర పోరాటం..

రెవెన్యూ మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సర్వే నెంబర్ 121 సమస్యను ఎమ్మెల్యే కూన రవికుమార్ బలంగా ప్రస్తావించారు. రైతులకు న్యాయం చేయాలని కోరుతూ ప్రభుత్వ దృష్టిని తీసుకువెళ్లారు. ఈ సమస్యను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి భూముల అసలు పరిస్థితిని వివరించారు.

సర్వే ఆదేశాలు - రైతుల విజయానికి తొలి అడుగు...

ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించి డైరెక్టర్ ఆఫ్ సర్వే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. స్వాతంత్ర్యం తర్వాత కూడా సర్వే జరగని ఈ భూములకు సర్వే నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తించిన అధికారులు, 2026 మే 29న అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వే అధికారికంగా సర్వే నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారు.

### అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు..

కొత్తరోడ్డు ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవాలనే ఉద్దేశంతో కొందరు రాజకీయ నాయకులు ప్రభుత్వ భూములంటూ తప్పుడు ప్రచారం చేయడం, అధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం, ప్రజల్లో అపోహలు సృష్టించడం దురదృష్టకరం. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన నాయకులు రాజకీయ స్వార్థం కోసం రైతులను ఇబ్బందులకు గురిచేయడం బాధాకరం. నాయకుడు అంటే ప్రజల బాధను తన బాధగా భావించి సమస్యల పరిష్కారానికి కృషి చేసే వ్యక్తి. ఆ నిర్వచనానికి నిలువెత్తు నిదర్శనం ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్. కొత్తరోడ్డు భూ సమస్య పరిష్కారం కోసం ఆయన చేసిన పోరాటం ప్రజా ప్రతినిధిగా ఆయన నిబద్ధతకు నిదర్శనం. నాయకుడు అంటే ప్రజల బాధని అర్థం చేసుకుని వారి సమస్యలను తీర్చే వాడని తోటాడ రైతులు పేర్కొంటున్నారు. ఏదేమైనప్పటికీ వందేళ్ల భూ సమస్యకు పరిష్కారం దిశగా అడుగు పడుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546